నాగ మద్దిలేటి పరామర్శ

*** చిన్నంబావి మండల భారత రాష్ట్ర సమితి నాయకులు**

చిన్నంబావి మండలం 09 (వుదయం రిపోర్టర్)

చిన్నంబావి మండల పరిధిలోని వెల్టూరు గ్రామానికి చెందిన భారత రాష్ట్ర సమితి కార్యకర్త నాగమద్దిలేటి గత కొన్ని రోజుల క్రితం బైకు ప్రమాదానికి గురై ఎడమ చెయ్యి ప్యాక్చర్ అయినది. ఈ విషయం తెలుసుకున్న తెలుసుకొన్న చిన్నంబావి మండల భారత రాష్ట్రానికి నాయకులు, కార్యకర్తలు, బాధిత కుటుంబం వెల్లటూరు గ్రామంలోని వారి ఇంటి దగ్గరకు వెళ్లి నాగమద్దిలేటికి ప్రమాద ఎలా జరిగింది అనే వివరాలు అడిగి తెలుసుకుని ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని త్వరగా కోలుకొని బయటికి రావాలని వారికి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటుంది అని ఈ సందర్భంగా అన్నారు. నాగమద్దిలేటి కుటుంబానికి వడ్డేమాన్ రామకృష్ణుడు 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అలాగే తగరం ఉగ్ర నరసింహ కూడా నాగమద్దిలేటి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం ఇచ్చి మేమున్నామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నాగ మద్దిలేటి కుటుంబాన్ని పరామర్శించిన చిన్నంబావి మండల భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు స్వామి, వడ్డేమాన్ రామకృష్ణుడు, కేతపాగ సుధాకర్, సంకటి మద్దిలేటి, కత్తి నారాయణ ఉగ్ర నరసింహ, బిసన్న, హిట్లర్ నరసింహ, తగరం నాగరాజు, రవి, రాజేష్, తగరం కృష్ణ, తోళ్ల నాగేంద్రం తగరం శ్రీనివాస్, వెంకటేష్ మరియు తగరం నాగేష్, తదితరులు పరామర్శించి త్వరగా కోలుకోవాలని అలాగే చిన్నంబావి మండల పరిధిలోని ఏ ఒక్క బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తకు ఏ ఆపద వచ్చిన చిన్నంబావి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముందుంటారని ఈ సందర్భంగా తెలియజేశారు.

కాళోజీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

సంగారెడ్డి వుదయం :

ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్ర గ్రంథాలయం సంగారెడ్డిలో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు జి. అంజయ్య, కార్యదర్శి ఎం. మనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ భాష, యాసలోని పదును, ప్రత్యేకతను తన రచనల ద్వారా ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు కాళోజీ నారాయణరావు అని కొనియాడారు. ఆయన జయంతి సందర్భంగా జరుపుకునే తెలంగాణ భాషా దినోత్సవం ప్రతి తెలంగాణ బిడ్డకు ఎంతో ప్రత్యేకమైనదన్నారు. తెలంగాణ భాష కేవలం మాటతీరు , అది మన సంస్కృతి, జీవన విధానం, ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. తెలంగాణ భాష, యాసకు సాహిత్య గౌరవాన్ని తీసుకురావడంలో కాళోజీ గారి పాత్ర చిరస్మరణీయమని అన్నారు.కాళోజీ గారి ప్రజా చైతన్య స్ఫూర్తిని, ఆలోచనా విధానాన్ని నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తెలంగాణ భాషా వైభవాన్ని కాపాడుతూ, మన భాష పట్ల గౌరవాన్ని మరింతగా పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పిస్తూ, తెలంగాణ భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల సాకారం

అచ్చంపేట, సెప్టెంబర్ 09 (వుదయం ప్రతినిధి):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాల సొంతింటి కల సాకారమవుతుందని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. బుధవారం అచ్చంపేట మండలంలోని చెన్నారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను సబ్ కలెక్టర్ సలోని చాబ్రాతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.గ్రామానికి చెందిన లబ్ధిదారురాలు అనిత తనకు మంజూరైన ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకొని గృహప్రవేశం చేయగా, కలెక్టర్, సబ్ కలెక్టర్ కలిసి నూతన గృహాన్ని సందర్శించి రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. లబ్ధిదారురాలు అనిత, ఆమె భర్త రాజుకు శుభాకాంక్షలు తెలిపారు ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకొని సొంతింటి కలను సాకారం చేసుకోవడం అభినందనీయమన్నారు. మంజూరైన ఇళ్ల నిర్మాణాలు నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత ప్రణాళిక ప్రకారం వేగంగా పూర్తయ్యేలా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పథక ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని, గ్రామీణ ప్రాంతాల్లో నిర్మాణాల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలించి లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సైదులు, ఎంపీడీవో అరవిందర్ రావు, సర్పంచ్ ప్రేమలత, అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం

కల్వకుర్తి, సెప్టెంబర్ 09 (వుదయం ప్రతినిధి):

కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.బుధవారం ప్రిన్సిపాల్ ఆచార్య శ్రీపాద శార్వాణి అధ్యక్షతన తెలుగు విభాగం ఆధ్వర్యంలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ప్రజాకవి కాళోజీ సేవలు చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ ప్రజానీకానికి అర్థమయ్యే రీతిలో ఎన్నో కవితలు రచించి ప్రజలను చైతన్యపరిచిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. కాళోజీ సేవలను గుర్తించి భారత ప్రభుత్వం 1992లో పద్మ విభూషణ్ అవార్డుతో సత్కరించిందని గుర్తుచేశారు. నిజాం నిరంకుశ పాలనకు, అరాచకాలకు వ్యతిరేకంగా కలం, గళం విప్పిన ధీరుడని తెలిపారు. "పుట్టుక నీది, చావు నీది.. బతుకంతా దేశానిది", "అన్యాయాన్ని ఎదిరిస్తే నా గొడవకు సంతృప్తి" అనే ఆయన ఆశయాలను, ఆలోచనలను నేటి తరం గుర్తించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన సేవలను గుర్తించే ప్రభుత్వం కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకుంటోందన్నారు. వరంగల్ లోని ఆరోగ్య విశ్వవిద్యాలయానికి కూడా ఆయన పేరు పెట్టారని తెలిపారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ గౌడ్, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ రాజు, తెలుగు శాఖాధ్యక్షులు డాక్టర్ వెంకటేష్ గౌడ్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు డాక్టర్ పాపయ్య యాదవ్, శ్రీనివాస్ గౌడ్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మందుల నిల్వలో నిర్లక్ష్యం వద్దు

*** సెంట్రల్ మెడిసిన్ స్టోర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన**
*** డీఎంహెచ్ఓ డా. సంధ్యా కిరణ్మయి**

గద్వాల సెప్టెంబర్ 09 (వుదయం కరస్పాండెంట్)

జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ మెడిసిన్ స్టోర్‌ను జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. సంధ్యా కిరణ్మయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్‌లోని మందుల నిల్వలు, రికార్డుల నిర్వహణ, మందుల ఇండెంట్, పంపిణీ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టాక్, ఇండెంట్ రిజిస్టర్లలో నమోదైన వివరాలను భౌతిక నిల్వలతో సరిపోల్చి చూశారు. మందుల నిల్వలు, వినియోగం, పంపిణీ వివరాలను ఎప్పటికప్పుడు రికార్డుల్లో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అవసరానికి అనుగుణంగా మందులు సకాలంలో సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మందుల కాలపరిమితి, బ్యాచ్ నంబర్లు, నిల్వ విధానం, పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలను పరిశీలించారు. కాలపరిమితి సమీపిస్తున్న మందులను గుర్తించి నిబంధనల ప్రకారం వినియోగించాలని సూచించారు. అత్యవసర మందుల కొరత రాకుండా ముందస్తు ప్రణాళికతో ఇండెంట్లు సిద్ధం చేసుకోవాలని తెలిపారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మందుల సరఫరా వ్యవస్థ పటిష్టంగా ఉండాలని, విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఆమె వెంట ప్రోగ్రాం అధికారి డా. ప్రసూనరాణి, జిల్లా వ్యాక్సిన్ స్టోర్ మేనేజర్ నరేందర్‌బాబు ఉన్నారు.

పల్కపల్లి పాఠశాలలో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం

అచ్చంపేట, సెప్టెంబర్ 09 (వు దయం ప్రతినిధి):

కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవాన్ని బుధవారం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల పల్కపల్లిలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు అందమైన దస్తూరి, పాటలు, పద్య పఠనం, పదాల అంత్యాక్షరి వంటి పోటీలు నిర్వహించారు. విజేతలకు చిమ్మపూడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రశంసా పత్రాలు, కథల పుస్తకాలను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గోపాల్ గారి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల తెలుగు పండితురాలు పోలసాయి జ్యోతి, ఉపాధ్యాయులు శేఖర్ ముదిరాజ్, విజయ్ కుమార్, సీఆర్పీ స్వాతి, ప్రీ ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ శ్రీవాణి, చిమ్మపూడి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

స్థల పట్టాల పత్రాలు తక్షణమే సమర్పించండి

*** గద్వాల శివారులో ప్రభుత్వ సేకరిత భూముల పట్టాల పరిశీలన**
*** గద్వాల తహసీల్దార్ హరికృష్ణ**

గద్వాల, సెప్టెంబర్ 09 గద్వాల సెప్టెంబర్ 09 (వుదయం కరస్పాండెంట్)

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గద్వాల మండలం, గద్వాల గ్రామ శివారు పరిధిలోని సర్వే నంబర్లు 968, 969, 979, 980, 983, 984, 985లో ప్రభుత్వం సేకరించిన భూముల్లో 2013లో ఇంటి స్థల పట్టా ధ్రువపత్రాలు పొందిన లబ్ధిదారుల పత్రాలను పరిశీలిస్తున్నట్లు గద్వాల తహసీల్దార్ హరికృష్ణ తెలిపారు.సదరు భూముల్లో ప్రభుత్వం 350 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపడుతున్న నేపథ్యంలో, కొంతమంది లబ్ధిదారులు తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించి రిట్ పిటిషన్లు దాఖలు చేసినట్లు తెలిపారు. న్యాయస్థానం ఆదేశాల మేరకు లబ్ధిదారుల వద్ద ఉన్న పట్టా ధ్రువపత్రాలను ప్రభుత్వ రికార్డులతో సరిపోల్చి వాటి నిజానిజాలను నిర్ధారించి నివేదిక సమర్పించాల్సి ఉందన్నారు. మొత్తం 558 మంది దరఖాస్తుదారుల్లో ఇప్పటికే 375 మంది తమ ధ్రువపత్రాలను సమర్పించారని, ఇంకా 183 మంది తమ వద్ద ఉన్న అసలు పట్టా ధ్రువపత్రాలతో పాటు సంబంధిత ఇతర పత్రాలను సెప్టెంబర్ 18వ తేదీలోగా గద్వాల తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.నిర్దేశిత గడువులోగా పత్రాలు సమర్పించని పక్షంలో కార్యాలయంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ రికార్డుల ఆధారంగా తదుపరి చర్యల నిమిత్తం జిల్లా కలెక్టర్‌కు నివేదిక సమర్పిస్తామని తహసీల్దార్ హరికృష్ణ స్పష్టం చేశారు.

ఏది మనదో అదే మనదగ్గర ఉంటుంది....

*** శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శివకుమార్ గౌడ్.....**

వుదయం న్యూస్ శివ్వంపేట సెప్టెంబర్ 9....

మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం లో కొలువు తీరిన శ్రీ దత్తాత్రేయ మహాస్వామి కి శిరిడీ సాయిబాబా కు శ్రావణమాసం బుధవారం పురస్కరించుకొని దేవతామృతులకు శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన అర్చకులు శాస్త్రా నటరాజ్ శర్మ ఆధ్వర్యంలో ప్రముఖ సంఘ సేవకులు శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఫౌండర్ పెద్ద గౌని జిన్నారం శివకుమార్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించి. మధ్యాహ్నం బాబా కు హారతి అనంతరం బాబా గురించి ఇలా వివరించారు. మంచికాని, చెడుకాని ఏది మనదో అది మన దగ్గర ఉంటుంది. ఏది ఇతరులదో అది వారి వద్దే ఉంటుందని బాబా ఎప్పుడూ చెప్పేవారు.బాబా నిద్రించే తీరు మహా చిత్రంగా ఉండేది. నాలుగు మూరల పొడవు, జానెడు వెడల్పు గల కర్రబల్ల ఉండేది. దాని నాలుగు మూలలా నాలుగు దీపపు ప్రమిదలు పెట్టి దానిపై పడుకునే వారు. మూడడుగుల ఎత్తున వేలాడుతుండే ఆ బల్లపైకి బాబా ఎలా ఎక్కేవారో, ఎలా దిగేవారో, ఎలా పడుకునే వారో భక్తులకు అంతుబట్టని ఆశ్చర్యంగా ఉండేది. ఆ చిత్రాన్ని చూసేందుకు భక్తులు ఎంతో ప్రయత్నించేవారు. దీనితో బాబా ఆ కర్రబల్లను విరిచి ముక్కలు చేసి పడేశారు. మాటల సందర్భంలో ఒకసారి బాబా ఆ కర్రబల్ల మహిమ గురించి కాకా సాహెబ్కు చెప్పసాగారు. దానిపై బాబా మక్కువ పడుతున్నారనుకుని కాకాసాహెబ్ ఇట్లా అన్నాడు."బాబా! మీకింకా కర్రబల్లపై మక్కువ ఉంటే మరొకటి చేయించి మసీదులో వేలాడ దీస్తాను. మీరు దానిపై సుఖంగా పడుకోవచ్చు.""మహల్సాపతిని కింద విడిచి నేనొక్కడినే పైన పడుకోవడం ఇష్టం లేదు" అన్నారు బాబా.

"పోనీ, మహల్సాపతికి కూడా ఇంకొక బల్ల తయారు చేయిస్తాను" అని కాకా సర్దిచెప్పాడు.ఇక, బాబా విషయంలోకి వచ్చేశారు. తను పడుకునే కర్రబల్లను విరిచి పడేయడానికి గల కారణాన్ని, మహల్సాపతి మనఃచాంచల్యాన్ని ఇలా చెప్పారు."మహల్సాపతి అంతెత్తు బల్లపై ఎలా పడుకొనగలడు? ఎవరు పుణ్యం చేసుకుంటారో, ఎవరైతే కళ్లు తెరిచి నిద్రిస్తారో వారికే అది సాధ్యం. నేను నిద్రపోయేటప్పుడు మహల్లాపతిని నా పక్కన కూర్చుండి అతని చేయిని నా హృదయంపై ఉంచమంటాను. నా హృదయం నుంచి వచ్చే భగవన్నామస్మరణను వినాలని అతనికి చెప్పేవాడ్ని. నేను నిద్రిస్తే లేపమని చెప్పేవాడ్ని. ఈ చిన్న పనినే అతను సవ్యంగా చేయలేకున్నాడు. నిద్రలో కునికిపాట్లు పడుతున్నాడు. నిద్ర వల్ల బరువెక్కిన అతని చేతిని గమనించి 'ఓ భక్తా!' అని పిలవగానే లేస్తాడు. కళ్లు తెరిచి అప్పుడు కదులుతాడు. ఎవడైతే నేలపై చక్కగా నిద్రించలేడో, ఎవడు కదలకుండా ఉండ లేడో, ఎవడు నిద్రకు సేవకుడో వాడు ఎత్తయిన బల్లపై ఎలా పడుకోగలడు?"బాబా ఉపదేశంతో అక్కడున్న వారంతా కళ్లు తెరిచారు. చిన్న చిన్న పనుల్ని కూడా సవ్యంగా చేయలేకపోవడం, వ్యామోహంలో పడి కొట్టుకుపోవడం వంటివి సరిదిద్దుకోవాల్సిన లోపాలుగా బాబా చెప్పేవారు అని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు ప్రస్తుత సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పేట చేనేత కార్మికుల బతుకులతో చెలగాటం

*** కోట్ల రూపాయల అక్రమాలపై సమగ్ర విచారణ చేయాలి**
*** నారాయణపేట అఖిలపక్ష నాయకుల డిమాండ్**

నారాయణపేట సెప్టెంబర్ 9(వుదయం ప్రతినిధి)

నారాయణపేట చేనేత కార్మికుల బతుకులతో చలగాటమాడుతూ కోట్ల రూపాయల అక్రమాలపై సమగ్ర విచారణ చేయాలంటూ నారాయణపేటలో అఖిలపక్ష నాయకులు చేపట్టిన మహా ధర్నా కార్యక్రమంలో వారు డిమాండ్ చేశారు. చేనేత పరిశ్రమ తీవ్ర సంక్షోభంలో ఉందని.. కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా సొసైటీలు, అధికారుల స్థాయిలో అక్రమాలు జరుగుతున్నాయన్న ఆరోపణలతో అఖిలపక్షం నేతలు మండిపడ్డారు. చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని.. సొసైటీల్లో జరుగుతున్నాయని ఆరోపిస్తున్న అక్రమ లావాదేవీలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ బుధవారం నారాయణపేట జిల్లా కలెక్టరేట్ ఎదుట అఖిలపక్షం ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు.సీపీఎం, సీపీఐ, బీఎస్పీ, ఎంఐఎం, టీఆర్ఎస్, టీడీపీ, జనసేన, రాజ్యాధికార పార్టీతో పాటు వివిధ ప్రజా సంఘాలు, చేనేత కార్మిక సంఘాల నాయకులు ఈ ధర్నాకు మద్దతు తెలిపారు. చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు శాంతికుమార్, ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బందమీది బాలరాజు, చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు కించి నారాయణ తదితరులు ధర్నాకు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూనారాయణపేటలోని గాంధీనగర్ హెచ్‌డబ్ల్యూసీ సొసైటీ, గాంధీనగర్1, చిన్న జైత్రం ఎఫ్ఎం హెచ్ సొసైటీ, లక్ష్మి సిల్క్ సొసైటీల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని అఖిలపక్ష నాయకులు ఆరోపించారు. ఒక సొసైటీలో కార్మికులకు మగ్గాలు, లాడీలు అందించకుండానే కేవలం కాగితాలపై లావాదేవీలు చూపిస్తూ రూ.40 నుంచి రూ.41 కోట్ల వరకు అక్రమాలు జరిగినట్లు వారు ఆరోపించారు.

ఈ వ్యవహారంలో సంబంధిత అధికారులు, సొసైటీ నిర్వాహకుల పాత్రపై పూర్తి స్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై గతంలోనే జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాలు అందించినప్పటికీ సరైన స్పందన రాలేదని వారు పేర్కొన్నారు. సొసైటీల ఖాతాలు, రికార్డులు, కార్మికుల పేర్లపై జరిగిన లావాదేవీలను పూర్తిస్థాయిలో పరిశీలించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం వెటనే స్పందించి చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో ఆందోళనలను మరిత ఉధృతం చేస్తామని అఖిలపక్ష నాయకులు హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు ఓం ప్రకాష్, శ్రీనివాసులు, కృష్ణ మడీవాల్, జి. శ్రీనివాస్, వెంకటేశ్, తాహిర్‌తో పాటు అశోక్, పల్లెబండ్ల నర్సిములు, తఫీ చంద్, డా. యూసుఫ్ తాజ్, కె. కాశప్ప, గద్దం కృష్ణయ్య, చల్లా వెంకటేశ్, హాజీ తుల్రానా, యాబన్నచౌదరి, రాఘవచౌదరి, నీరం వెంకటయ్య, జి. వెంకటేశ్ యాదవ్, సొఫిమజర్ హుసేన్, శ్రీకాంత్, కొసిని విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొని మద్దతు తెలిపారు.

పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల వ్యవహరిస్తున్నారు

మెదక్ జిల్లా వుదయం

నిజాంపేట మండలం అసెంబ్లీ సమావేశానికి వెళ్తున్న బిఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రులు ఎమ్మెల్యే హరీష్ రావు,కేటీఆర్,మహిళ సబిత ఇంద్రారెడ్డి, పై దాడి హేయమైన చర్య నిజాంపేట మండల యూత్ ఉపాధ్యక్షులు రాము అన్నారు. రాష్ట్రంలో పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల్లా పనిచేస్తున్నారని మండిపడ్డారు. ఇకనైనా పోలీసులు నీ ప్రవర్తన మార్చుకోవాలని రానున్నది మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమే అని వారు ధీమా వ్యక్తం చేశారు.

ప్రజా కవి కాళోజీ జీవితం నేటి తరానికి ఆదర్శం

*** జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక**

నారాయణపేట టౌన్ సెప్టెంబర్ 9(వుదయం ప్రతినిధి)

ప్రజాకవి కాళోజీ నారాయణరావు తన రచనల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని, ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ ప్రియాంక అన్నారు.కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని బుధవారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో ఏర్పాటు చేసిన కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ ప్రియాంక ముఖ్య అతిథిగా హాజరై కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలు, సామాజిక అంశాలను తన రచనల ద్వారా ప్రజల ముందుకు తీసుకువచ్చి వారిలో చైతన్య స్ఫూర్తిని నింపిన మహనీయుడు కాళోజీ అని అన్నారు. తెలంగాణ భాష, సంస్కృతి పరిరక్షణకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమంలో కాళోజీ సాహిత్యం ప్రజల్లో చైతన్యం నింపిందని, ఆయన రచనలు, ఆలోచనా విధానాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కాళోజీ ఆశయాలను కొనసాగిస్తూ సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్, వైస్ చైర్ పర్సన్ మంజుల, డీ డబ్ల్యు ఓ రాజేందర్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, కలెక్టరేట్ ఏ వో అనిల్ కుమార్, డీ పీ ఆర్ వో రషీద్, మున్సిపల్ కమిషనర్ శంకర్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బేగంపేటలో తెలంగాణ భాషా దినోత్సవం

*** తెలంగాణ భాష, యాస, సంస్కృతి పరిరక్షణ అందరి బాధ్యత**
*** ప్రధానోపాధ్యాయురాలు ఎం. ప్రమీల**

దౌల్తాబాద్ సెప్టెంబర్ 09(వుదయం):

ప్రజాకవి కాళోజీ నారాయణరావు స్ఫూర్తితో తెలంగాణ భాష, యాస, సాహిత్యానికి ప్రత్యేక గుర్తింపు లభించిందని బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. ప్రమీల అన్నారు. కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ భాషా దినోత్సవాన్ని బుధవారం రాయపోల్ మండలం బేగంపేట జడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు, తెలుగు క్విజ్, తెలుగు బోధన-అభ్యసన సామగ్రి ప్రదర్శన నిర్వహించారు. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన నాటకం, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఎం. ప్రమీల మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రజల భాష, యాస, సంస్కృతి, జీవన విధానాన్ని తన రచనల ద్వారా ప్రతిబింబించారని అన్నారు.

తెలంగాణ భాష, యాస, సాహిత్యం, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించి భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు మాతృభాషపై అభిమానం పెంపొందించుకోవడంతో పాటు తెలంగాణ సాహిత్యాన్ని అధ్యయనం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె. సంజీవ్, ఎ. నవీన్‌కుమార్, టి. రాములు, డి. నర్సింలుగౌడ్, కె. భాస్కర్‌రెడ్డి, పి. దివాకర్, డి. ప్రభాకర్, ఎం. వసంత, జి. వసంత, పి. పావని, బి. అమరేందర్, జి. రాజేంద్ర, జి. ప్రసాద్, ఎ. కమలాకర్, ఎల్.రమేష్, సీఆర్పీ యాదగిరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధము

*** ప్రమాదంలో తీవ్రముగా గాయపడ్డ రోడ బచ్చన్న**
*** గాయపడిన వారిని పరామర్శించిన మాజీ జడ్పిటిసి కేసిరెడ్డి వెంకటరమణ చిన్నారెడ్డి**

చిన్నంబావి మండలం 09 (వుదయం రిపోర్టర్)

చిన్నంబావి మండల పరిధిలోని గూడెం గ్రామంలో తెల్లవారు జామున రోడ్డ బిచ్చన్న అనే వ్యక్తి ఇంట్లో షార్ట్ సర్క్యూట్తో ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో రొడ్డ బిచ్చన్నకు తీవ్ర గాయాలయ్యాయి, ఇంట్లో వస్తువులు పూర్తిగా ఖాళీ బూడిదయ్యాయి. బీరువాలో ఉన్న వస్తువులు దాక్యుమెంట్స్ పాసు బుక్కులు సర్టిఫికెట్స్ నగదు బంగారం పూర్తిగా ఖాళీ బూడిదగా మారిపోయాయి. ఈ ప్రమాదంలో గాయపడిన రోడ్డ బిచ్చన్నను అంబులెన్స్ సహాయంతో వీపనగండ్ల హాస్పిటల్ కి తరలించడం జరిగింది. బిచ్చన్న పరిస్థితి చాలా సీరియస్ గా ఉండటంతో అక్కడి నుంచి వనపర్తి గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న చిన్నంబావి మండల మాజీ జడ్పిటిసి కేసిరెడ్డి వెంకట్రావు అమ్మ హుటాహుటిన వనపర్తి ప్రభుత్వ హాస్పిటల్ కు చేరుకొని రొడ్డ బిచ్చనను పరామర్శించారు.కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించి మనోధైర్యానిచి ప్రమాద